# ఏం కావాలి?

—అఖిలేష్

## "ఏవండీ అయిదయినట్టుంది లేద్దురూ, మళ్ళీ పాలయిపోతాయి—"

**శ్రీమతి మేలుకొలుపుతోటి జారిన లుంగీ సర్దుకుంటూ నిద్ర కళ్ళతోటే పాలకి సంచి అందుకుని బయల్దేరాడు శ్రీపతి.**

ఓ పాతిక మంది దాకా అప్పటికే లైన్లో నిలబడున్నారు. లేవడానికి బద్ధకించినందుకు మనసులోనే తిట్టుకుంటూ లైన్లో నిలుచున్నాడు. ఓ నలుగురి ముందున్న రామారావు వెనక్కి తిరిగి చూసినప్పుడు "నాకూ ఓ మూడు పేకెట్లు తీసుకోండి-" అన్నట్టు సైగ చేశాడు శ్రీపతి.

కానీ రామారావు దాకా కూడా రాలేదా పేకెట్లు. ఇద్దరూ కలిసి వూరంతా తిరిగి ఎలాగో చెరో అర లీటరు పేకెట్లతో ఇల్లు చేరారు.

పాలు వంటింట్లో పడేసి మంచమెక్కాడు. మంచమెక్కిన తరువాత గుర్తించాడు గదినిండా పొగ అలుముకుందని

"అబ్బ... ఏంటే ఈ పొగా-" ఎక్కడిదో విసుగు పొగమీద కనిపిస్తోంది. ఆవిడ రుస రుసలాడుతూ "పొగరాకుండా ఎలా చావమంటారు? గేసయిపోయింది, కిరోసిన్నిండుకుంది... కర్రలతో ఛస్తున్నాను. అక్కడికీ పొద్దున్నే దేబ్బె మొహమేసుకుని పక్కింటికెళ్ళాను - స్పేరు సిలిండరుందేమోనని, లేదు. ఇంకెలా వచ్చేది? మీకు పొగ పడకపోతే వెళ్ళి కిరసనాయిలు తెండి. అంతేకానీ వినిపించకుండా వీణవాయించడం నా వల్ల కాదు" అంది.



వంటింట్లోంచే సుడిగాలిగా వచ్చిన ఆ జవాబు వడగాలిలా తగిలిన దెబ్బతో శ్రీపతి నిద్ర కాస్తా ఎగిరిపోయింది. డబ్బా పట్టుకుని కిరసనాయిలు వేట మొదలెట్టేడు.

కిరసనాయిలు దగ్గర్లో పెద్ద 'క్యూ'! క్యూలో డబ్బా పెట్టి, కొట్టు తెరిచేసరికి ఎనిమిదవుతుంది కదా ఈలోపు పేపరు చూద్దామని మళ్ళీ యింటికొచ్చేడు.

"ఏవండీ ఇంట్లో రెండే వంకాయలున్నాయి. అవెవరి ముక్కులోకీ రావు. ఓ పావు కేజీ వంకాయలు తెచ్చిపడేద్దురూ..." అంటూ పురమాయించి ఏడుస్తున్న చంటాడ్ని ఎత్తుకుని పొగ సముద్రంలో మునిగిపోయింది శ్రీమతి.

ఎంత తిరిగినా వంకాయలు కనబడలేదు. ఒహ వేళ కనబడ్డా వాడి వంకర్లు తిరుగుతున్నవే

> భౌతిక జీవితావసరాలేవీ తీరే పరిస్థితి లేకపోతే, మనిషి... మరీ ముఖ్యంగా మధ్య తరగతి మనిషి ఖులాసా కాలక్షేపాలలో కనీస ఉపశాంతిని వెతుక్కుంటాడు. అందుకే ఇన్ని రకాల విలాస వినోద కాలక్షేపాలు! అయితే, యీ 'ఉపశాంతి'కి అలవాటుపడి అసలు 'శాంతి'ని కోల్పోతాడు. అలవాట్లకు లొంగిపోయి, అవసరాలేమిటో తనే

కానీ మంచివి కళ్ళబడలేదు. సిన్నవయితే, అవే కొనేవాడేమో కానీ ఇవాళ జేబునిండా డబ్బుండడంతో వాడినవి కొనబుద్ధవలేదు. నవనవలాడుతున్న దొండకాయలు నాలుగున్నర జేసి ఓ అరకిలో కొన్నాడు. కిరసనాయిలు కొత్త స్టాకు అయిపోయింది. రేపిస్తానన్నారు. ఖాళీ డబ్బా ఊపుకుంటూ ఇంటికి చేరేడు.

కూరల సంచి అందుకుంటూనే- "డబ్బు చేతికొస్తే మరి ఖర్చు కంతే వుండదు. ఆ వంకాయిలే తెచ్చి వుంటే యింట్లో వున్నవి కూడా కలిపేదాన్ని కదా... ఇప్పుడవి వాడ బెట్టాలి ఏం పన్లో ఏం మనిషో" అని సణుక్కుంటూ మళ్ళీ పొగ సముద్రంలోకే...!

పేపరు తిరగేద్దామని కూర్చునేసరికి మళ్ళీ శ్రీమతి తయారు. ఈసారి 'ఏం కావాలి' అన్నట్టు చూసాడు శ్రీపతి.

"కిరసనాయిలెలాగూ లేదు. గేసేము కెళ్ళి,

అవసరమయితే ఎవరి మొహాన్నయినా నాలుగు డబ్బులు వదిలించయినా సిలిండరు తేవాలి. పొద్దున్న కాబట్టి సరిపోయింది. సాయంత్రం కూడా ఈ బాధలు పడమంటే నావల్ల కాదు" అంది, మంకెన పూవుల్లా వున్న కళ్ళని మళ్ళీ నలుపుకుంటూ.

"ప్లాంట్ పెద్దదవుతుంది. పది పదిహేను రోజుల దాకా గేసు రాదని చావు కబురు చల్లగా చెప్పాడు గేసువాడు!"

మెల్లిగా స్నానం కానిచ్చి భోజనానికి కూర్చు న్నాడు శ్రీపతి. కంచంలో పదార్థాలన్నీ కవురు కంపే. "మిగుని అతి ప్రయత్నం మీద అను కోవాల్సి వచ్చింది." పాపం తను మట్టుకింత కన్నా ఏం చేస్తుందిలే-" శ్రీపతి యిలా అను కోడం తెల్లారిన తరువాత అప్పుడే అది పదో సారి. ఎలాగో భోజనం అయిందనిపించేడు. ఏం

తెలుసుకోలేని పరిస్థితిలో పడిపోతాడు. తన అవసరాలు తనకు తెలిస్తే, వాటిని తీర్చుకునేందుకు ప్రయత్నిస్తాడు. ఆ ప్రయత్నమన్నా అతనికి ఆత్మవిశ్వాసమిస్తుంది. ఏ తాత్కాలిక ఉపశాంతీ దొరక్క, ఏం కావాలో తనకే తెలీకపోతే... మనిషి పిచ్చివాడైనా కావాలి, లేక కోపంతో 'పిచ్చి'వాడైనా కావాలి. అంతే

చెయ్యాలో తోచక సిగరెట్టు వెలిగించి వీధి వరండాలో పచార్లు చెయ్యడం మొదలుపెట్టేడు.

"మార్నింగ్ షో కెల్దామొస్తారా?" అనడి గాడు రామారావు.

చేసేదేం లేదు. కనక 'సరే'నన్నాడు.

తీరా హాలు దగ్గర కెళ్ళేసరికి 'హవుస్‌ఫుల్ బోర్డు'! ఆర్రూపాయిల టిక్కెట్టు ఇరవై రూపాయిల్ట. మహా చిరాగ్గా వుంది శ్రీపతికి. ఓ యాభై నోటు జేబులోంచి తీస్తూ రెండు టిక్కెట్లు కొనడానికి తయ్యారయిపోయాడు!

"మూడు గంటలాటకి ఇరవై తగలెయ్యడ మెందుకు? ఆకాడికి పాతిక టిక్కెట్టుకి సుబ్బరంగా సాయంత్రం వరకూ క్రికెట్టు చూడొచ్చు" అంటూ స్టేడియం వైపు లాక్కె ళ్ళాడు రామారావు.

దారి పొడుగునా రామారావే ఏదో ఒకటి మాట్లాడుతూ వున్నాడు. శ్రీపతికి చాలా చిరాగ్గా వుందేమో ఇవేం తలకెక్కడం లేదు. మర్యాదకోసం వింటువున్నట్టు నటిస్తున్నాడు. అంతే.

వెళ్ళేసరికి స్టేడియం బయట కౌంటర్ ఖాళీగానే వుంది. దూరంగా అక్కడా అక్కడా పోలీసులు తప్పిస్తే పెద్దగా జనాలు ఎవ్వరూ లేరు.

'రెండు' అంటూ పాతిక రూపాయిల కౌంటర్లో యాభై రూపాయిలు పెట్టాడు శ్రీపతి.

'అయిపోయి గంటయిందండి, కాష్ మూసు కుంటున్నామంతే' అన్నాడు కౌంటరబ్బాయి. అంతే గోడకి తగిల్న బంతిలా బయట కొచ్చేడు శ్రీపతి. 'దొంగనాకొడుకులు...' అంటూ చేతికందిన కేజీ గుండంత రాయి తీసి స్టేడియంలో పడేట్టు ఎత్తుగా విసిరేసి బూతులు లంకించుకున్నాడు.



శ్రీపతి రాయి తీయడం చూసిన ఓ పోలీసు 'విజి'లూదుకుంటూ వెంటబడ్డాడు. వాడు పట్టుకునేలోగా వాడికందకుండా పరిగెత్తించి లాక్కుపోయాడు రామారావు.

***          ***          ***

స్టేడియంకి ఓ మూడు వీధులవతల ఓ చిన్న హోటల్లో ఫ్యామిలీ రూములో జబ్బ పట్టుకుని శ్రీపతిని కూలేశాడు రామారావు.

"ఆ పోలీసు మనల్ని పట్టుకుని వుంటే ఏమయ్యేదో తెల్సా? మన్నో ఎర్ర పార్టీ ఏజంటనే వారు. మన్నిసిరింది బాంబనేవాళ్లు. అయినా ఆ రాయి స్టేడియంలో ఏ పిల్లాడికయినా తగిల్తే?... ఇబ్బాల్ ఖనర్ లైఫ్... టిక్కెట్టు దొరకనంత మాత్రాన అంతగా ఇదైపోతే ఎలా?" పరిగెట్టిన అలుపుతో నగరుస్తూ మెల్లిగా చీవాట్లు పెట్టడం మొదలుపెట్టాడు రామారావు.

రెండు చేతుల్తోటే తల పట్టుక్కూర్చున్న శ్రీపతి ఈ మాటలు విని తలెత్తి రామారావు వైపు అదోలా చూసేడు.

"అయినా..." అంటూ రామారావు ఇంకా ఏదో చెప్పబోయేంతలో "ఇంక చాలు" అన్నట్టు చేయెత్తి, మెల్లిగానే అయినా రోషం నిండిన గొంతుకతో చెప్పడం మొదలు పెట్టాడు శ్రీపతి.

"కాదు రామారావ్ నేనూ పిల్లలు గలవాడినే. నాకూ తెలుసు అదెవరి కయినా తగిల్తే ఏమవు తుందో... కానీ పొద్దున్నే పాలకెళ్ళా..., కిరసనాయిలుకెళ్ళా..., గేసు కెళ్ళా... ఆఖరుకి వంకాయలకెళ్ళా... ఏవీ దొరకలేదు. ఇంకేం చెప్పమంటావు? నిన్నటి వరకూ ఏవైనా కొనడానికి డబ్బులు లేక అప్పుల కోసం తిరిగాను. నిన్ననే జీతాలొచ్చాయి. ఇప్పుడు కావల్సినవి కొనుక్కోడానికి నా దగ్గర డబ్బులున్నాయి. కానీ ఏవీ దొరకలే. పోనీ... వీటన్నింటినీ తప్పించుకోడానికి సినిమా కెళ్ళాం... ప్చ్...! స్టేడియం కెళ్తే ఏమయిందో నీకే తెలుసు..."

రెప్పెయ్యకుండా చూస్తున్నాడు రామారావు. కొంచెం ఆగి ఊపిరి పీల్చుకుని మళ్ళీ ఎత్తుకున్నా డక్కడే.

"దేశంలో అవసరమైనవే కావు అనవసరం అయినవి కూడా దొరకడం లేదు. అక్కర్లేనివన్నీ మనకలవాటు చేస్తారు. అలవాటు అయిన తరువాత దొరక్కుండా చేస్తారు. అక్కర్లేని వయినా ఇప్పుడు దొరికితే, అవసరాలు ఇంకెప్పుడైనా తీర్తాయేమోలే అనే ఆశ మిగిలేది కనీసం... కాని... ప్చ్... జీవితంలో ఏ ఆశా లేకుండా ఎలారా బతకడం? అందుకే ఆ స్థితిలో నన్ను నేను పట్టుకోలేకపోయాను. అయాం వెరీ... వెరీ సారీ" అంటూ లేచి పోయాడు శ్రీపతి.

రామారావు వెళ్ళిపోతున్న శ్రీపతిని చూస్తూ ఆలోచనల్లో పడిపోయాడు "ఏ ఆశా లేకుండా ఎలా బ్రతకడం?" అన్న శ్రీపతి ప్రశ్న హోరు గాలిలా చుట్టుకుంది.